


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 5 జనవరి 2026 10 పేజీలు


### పెరుగుతున్న ఆయిల్ పామ్

# సాగు విస్తీర్ణం

- ప్రభుత్వ మద్దతుతో ఆసక్తి చూపుతున్న రైతులు
- ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు ఉండవు
- మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదు ఏండ్లపాటు ఆదాయం
- అంతర పంటల సాగుకు అనుకూలం



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. ప్రభుత్వ మద్దతుతో పంట వేసేందుకు రైతాంగం ఆసక్తి చూపుతున్నది. అంతర పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదుపాటు ఆదాయం పొందే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు లేకపోవడం రైతులకు కలిసి వస్తుంది. నాలుగో ఏడాది నుంచి ప్రతి నెలా పంట దిగుబడి.. రాబడి చేతికి అందుతుంది.అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట కూడా ఒకటి. దేశంలో వంటలో ఉపయోగించే నూనెలో పామ్ ఆయిల్ వినియోగం ఎక్కువగానే ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నా మన దేశంలో ఈ పంట సాగు బాగా తక్కువ స్థాయిలో ఉంది. దీంతో మలేషియా, ఇండోనేషియా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దేశం ముడి చమురు (పెట్రోల్, డీజిల్) తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ (ఆయిల్ పామ్ చెట్ల నుంచి వచ్చిన గెలలతో తీసిన ఆయిల్)ని దిగుమతి చేసుకుంటుంది. 2లో



### కాంగ్రెస్ పార్టీ జెండా మోసినోళ్లకే

# పార్టీ టిక్కెట్

- మున్సిపల్ ఎన్నికల్లో 50 వార్డుల్లో గెలిచి తీరుతాం
- కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని వారు ఆధిపత్యం చలాయిస్తున్నారు
- పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ జెండా మోసినోల్లకే పార్టీ టిక్కెట్ ఇస్తామని, మున్సిపల్ ఎన్నికల్లో 50 వార్డుల్లో గెలిచి తీరుతాం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని వారు ఆధిపత్యం చలాయిస్తున్నారని, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ (మిగతా 2లో)



### కాళేశ్వరం బాధ్యులపై సిబిఐ

# వేగంగా చర్యలు తీసుకోవాలి

- కేసిఆర్ వల్లనే కృష్ణా జలాల కోసం జగడం
- మిషన్ భగీరథ అవినీతి పై చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**సూర్య, హుజూరాబాద్**

లక్షలాది రూపాయలు వెచ్చించి అసంబద్ధ ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మాణ అవకతవకలపై బాధ్యులైన వారిపై సిబిఐ వేగంగా (మిగతా 2లో)






### పనులు కావాలంటే

# ప్రదక్షిణలు చేయాల్సిందే

- అన్నదాతలకు అందని ఇంచార్జ్ సర్వే సార్
- డిప్యుటేషన్‌లో డిప్యూటీ తహశీల్దార్
- ఇద్దరికి బదులు ఒక్కరే ఆర్ఐ
- సీనియర్ అసిస్టెంట్ సీటు ఖాళీ 4లో
- తహశీల్దార్ కార్యాలయాన్ని వేదిస్తున్న సిబ్బంది కొరత

**సూర్య మల్లాపూర్**

### ఖనిలో నాణ్యత లేని మాంసం విక్రయ దారులపై

# చర్యలు ఏవి..?

- వెటర్నరీ, మున్సిపల్, పోలీసు అధికారుల ఉదాసీనతతో పెట్రేగిపోతున్న మాంసం వ్యాపారులు
- కఠినమైన చట్టాలు ఉన్న ఎందుకు అమలు చేయడం లేదు.!?
- ప్రజా ఆరోగ్యంపై అధికారులకు శ్రద్ధ లేదా...



**సూర్య-గోదావరిఖని:**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ముఖ్యంగా గోదావరిఖని పట్టణంలో పండగలు, వారాంతాలు, సెలవు రోజుల్లో కొంతమంది నాసిరకం మాంసం విక్రయిస్తున్న విక్రయదారులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారనే ప్రశ్నలు బలంగా వెలువడుతున్నాయి. ప్రతిరోజు మున్సిపల్ అధికారులు వధించే జంతువులను (మేక, గొర్రె, పొట్టేలు) తనిఖీలు చేపట్టి, సంబంధిత వైద్యాధికారి ధ్రువపరిచిన తర్వాతనే ఆ జంతువులను వధించాలి అనే ఖచ్చితమైన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అనే ప్రశ్నలు బలంగా వెలువడుతున్నాయి. 8లో

# పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం

(మొదటి పేజీ తరువాయి)

**-ఏ కాలమైనా ఇబ్బందులు లేవు..**

ఇంత డిమాండ్ ఉన్న పంట కాబట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట మీద ఎక్కువగా శ్రద్ధ చూపించి రైతులకు తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీపై అందిస్తున్నాయి. ఆయిల్ పామ్ పంట సాగు నిర్వహణ చాలా సులువు. ఉద్యానవన శాఖా అధికారుల సలహాలు, సూచనలతో సాగు చేస్తే మంచి దిగుబడి, ఆదాయం పొందే అవకాశం ఉంది. మిగితా పంటల సాగు పోలిస్తే కూలీల అవసరం ఎక్కువ ఉండదు. కుటుంబ సభ్యులు సాగు పనులు చేసుకోవచ్చు. చీడ, పీడల, కోతులు, ఇతర అటవీ జంతువుల బెడద ఉండదు. ప్రకృతి విపత్తులు అయిన వర్షాలు, వడగండ్ల వాన, తూఫాన్ ఇలాంటి వాటితో మిగితా అన్ని పంటలకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. ఏ కాలమైనా ఆయిల్ పామ్ సాగులో ఇబ్బందులు లేవు. ఎలాంటి ప్రకృతి విపత్తులు అయినా పంటకు నష్టం వాటిల్లదు.

**-నాలుగు ఏండ్లపాటు సబ్సిడీ..**

జిల్లాలో భూములు ఉన్న రైతులు అర్హులు. ఎకరం నుంచి ఎన్ని ఎకరాల్లో అయినా సాగు చేసే వారికి సబ్సిడీ అందుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పరికరాలకు 100 శాతం సబ్సిడీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఓసీలకు చెందిన రైతులకు 80 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. ఎకరం విస్తీర్ణంలో 50 మొక్కలు నాటుతారు. జిల్లాలోనే ఆయిల్ పామ్ నర్సరీ అందుబాటులో ఉంది. ఒక్కో మొక్క విలువ మార్కెట్లో రూ.213 ఉండగా, రైతులందరికీ 90 శాతం సబ్సిడీ వర్తింపజేస్తూ కేవలం రూ.20కే అందజేస్తారు. మొక్కలు, డ్రిప్, ఇతర సహాయం అన్ని కలిపి ఎకరానికి ప్రభుత్వం రూ. 52 వేల వరకు సబ్సిడీ నాలుగు ఏండ్లపాటు అందజేస్తుంది. డ్రిప్ సబ్సిడీ 12.5 ఎకరాలకు వస్తుంది.ఆయిల్ పామ్ సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి వస్తుంది. 4-6 వ సంవత్సరం వరకు 5 నుంచి 7 టన్నులు దిగుబడి వస్తుంది. 7వ సంవత్సరం నుంచి 10-15 టన్నులు దిగుబడి వస్తుంది. అలా దాదాపు 35 ఏండ్లపాటు ఆదాయం పొందే మార్గం ఉంది. నాలుగో ఏడాది నుంచి పంట దిగుబడి మొదలు అయి.. ప్రతినెలా పంట దిగుబడి.. ఆదాయం నిరంతరం వస్తుంది. అలాగే మొదటి నాలుగు ఏండ్లపాటు అంతర పంటగా కూరగాయలు, పసుపు, పూల మొక్కలు, ఆయిల్ పామ్ ఐదో సంవత్సరం నుంచి కంది, కోకోవా ఇతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చు.

**-194 మంది రైతులు.. 500 ఎకరాలు..**

జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 194 మంది రైతులు 500 ఎకరాల్లో సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. దానికి సంబంధించి డీడీలు సైతం చెల్లించారు. మిగితా రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో మొత్తం ఇప్పటిదాకా 2,393 ఎకరాలకు పైగా సాగులో ఉంది.

**-టన్నుకు 19,700 మద్దతు ధర**

బోయినపల్లి, ఇల్లంతకుంట, కోనరావుపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, సిరిసిల్ల, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, తంగళ్లపల్లి మండలాల్లో 62 మంది రైతులు ఆయిల్ పామ్ వేయగా, గత ఆరు నెలల్లో 130 టన్నుల వరకు దిగుబడి వచ్చింది. ఇప్పటిదాకా కోసి, పరిశ్రమకు తరలించారు. ఒక్కో టన్నుకు 19,700 ధర లభించింది. కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ ఉత్పత్తులు సేకరిస్తారు. వారం రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి.

**-జిల్లాకు దగ్గరలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ..**

ఖచ్చితమైన మార్కెటింగ్ ఉన్న పంట, దళారీలు ఉండరు. రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు పై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి పొందాలి. అలాగే ఆయిల్ పామ్ ఫాక్టరీ కూడా రాజన్న సిరిసిల్ల జిల్లాకు దగ్గరలోనే ఉన్న సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ కంపెనీ ఉంది. పంట సాగు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ గెలలు సేకరిస్తారు.

**- ఆసక్తి ఉన్న రైతులు వీరిని సంప్రదించాలి**

ఆసక్తి ఉన్న రైతులు తమ సమీపంలోని ఉద్యానవన శాఖ అధికారులు వీ గోవర్ధన్, ఉద్యాన అధికారి (సిరిసిల్ల డివిజన్) -89777 14049, సీ హెచ్ లోకేష్, ఉద్యాన అధికారి (వేములవాడ డివిజన్) 89777 14048, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బందిని సంప్రదించాలి.

### ఐదు ఎకరాల్లో వేసిన..

**- లకావత్ రాములు, వీర్నపల్లి మండలం**



ఆయిల్ పామ్ సాగు గురించి అధికారులు చెబితే ఐదు ఎకరాల్లో వేసిన. సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవు. నిర్వహణ సులువు. చీడ పీడల బాధ లేదు. అధికారుల సూచనల మేరకు సాగు చేసాను. మంచి దిగుబడి వచ్చింది.

### ప్రతి నెలా ఆదాయం.

**- తాట్ల లక్ష్మనర్సయ్య, ఓబులాపూర్, ఇల్లంతకుంట మండలం**



నేను నాలుగు ఎకరాల్లో పంట సాగు చేసాను. యాజమాన్య పద్దతులు పాటించాను. మూడు కోతల్లో కలిపి మూడువేల కిలోల వరకు వరకు దిగుబడి వచ్చింది. నాలుగో సంవత్సరం నుంచి ప్రతి నెలా ఆదాయం వస్తుంది.

### ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలి

**- గరిమ అగ్రవాల్, ఇంచార్జి కలెక్టర్, రాజన్న సిరిసిల్ల**



ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. అందరూ వేసే పంటలు కాకుండా దీనిని వేస్తే నాలుగో సంవత్సరం నుంచి 35 ఏండ్లపాటు ఆదాయం వస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని, యాజమాన్య పద్దతులు పాటించి అధిక దిగుబడి పొందాలి. ఆర్థికంగా లాభం పొందాలి.

# తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బీఆర్ఎస్

## - పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి రూ.4,500 కోట్ల నిధులు

## - తెలంగాణలో కాకుండా ఆంధ్రప్రదేశ్ లో సెమీ కండక్టర్ ల ప్రాజెక్ట్ ఏర్పాటు పై ఆగ్రహం

## -పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ

**సూర్య-గోదావరిఖని:** తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ఆ పాపం బీఆర్ఎస్ దేనని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచి ఆదాయం ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల పాలు చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభు త్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారని చెప్పుకొచ్చారు. రెండు సంవత్సరాలుగా తెలం గాణ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రజా పాలన అందిస్తోందని, 10 సంవత్సరాలుగా బీఆర్ఏస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తరువాత నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా సింగరేణి రిటైడ్ కార్మికులకు రూ.10 వేలు పెన్షన్ కావాలని పార్లమెంట్ లో ప్రస్తావించడం జరిగింది, మరో



మారు కేంద్రం దృష్టికి ఈ సమ స్యను తీసుకువెళ్లి రిటైర్డ్ కార్మికులకు లాభం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌లు, ఆటోమొబైల్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అవసరమైన సూక్ష్మ చిప్‌లను తయారు చేసే సెమీ కండక్టర్‌ల ప్రాజె క్టును రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభు త్వం తెలంగాణ కు రావాల్సిన ఆ ఇండస్ట్రీని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడం పట్ల ఎంపీ వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని,బిజెపి ప్రభుత్వం పేదల కోసం కాదు, ఆధాని అంబానీ లాంటి పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి రూ.4 వేల500 కోట్ల నిధులు తీసుకు రావడం జరిగిందని, రోడ్లు, రైల్వే లైన్లు, ఓవర్ బ్రిడ్జి ల కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిం దని చెప్పారు. రామగుండంఎన్టీపీసీ లో 2400 పవర్ ప్రాజెక్టు పనుల పురోగతి పై ఇక్కడిఎన్టీపీసీ అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. విదేశాల నుండి యూరియా రాకపోవడంతో, రామగుండం ఎరువుల కర్మాగారం లో పూర్తి స్థాయిలో యూరియా ఉత్పత్తి రాకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, ఇప్పటికైనా రాష్టానికి రావాల్సిన యూరియా ను ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. రామగుండం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్ర మంత్రిని కలవడం జరిగిందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సర్వే కోసం రూ.50 లక్షల రుసుము చెల్లించి అధికారులతో సర్వే చేయించడం జరిగిందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన మారుపేర్ల సమస్య పై పార్లమెంటులో ప్రస్తావించడం జరిగిం ది, త్వరితగతిన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఐఎన్ టియుసి సీనియర్ నేత బాబర్ సలీం పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.మల్లికార్జున్, రాచకొండ కోటేశ్వర్లు, కామ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా మోసినోల్లకే పార్టీ టిక్కెట్

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తల సమావేశం డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ప్రత్యేక ఆహ్వానితులు వెంకట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ఆదిపత్యం చెలాయించాలని చూస్తే మెడలు పట్టి గెంటాయాలని పిలుపునిచ్చారు. 1987 నుండి 2019 మినహా జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండావేగురవేసినం అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఐదేళ్ల మున్సిపల్ పాలనలో 16 మంది కమిషనర్లు మార్చిన ఘనత బీఆర్ఎస్ దే అని, ఏసీబీ దాడులు, విజిలెన్స్ తనిఖీలు, ఎనిమిది మంది అధికారులు జైలు పాలయ్యారు అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్ల నిద్ర పోయి జేబు నింపుకున్నారు. అభివృద్ధి అంటే నాయకుల జేబులు నింపేందుకు కాదు అన్నారు.జగిత్యాల మున్సిపాలిటీపై గౌరీ శంకర్ కు మున్సిపల్ పవర్ ఆఫ్ అట్టర్నీ రాసి ఇచ్చారా అని ప్రశ్నించారు. మున్సిపల్ పనులు ఎవరు చేస్తున్నారు. గౌరీ శంకర్ కన్స్ట్రక్షన్ మినహా ఎవరు చేయవద్దు అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరీ శంకర్ చెప్పినట్టు చేయకపోతే బదిలీలు ఇది జగిత్యాల మున్సిపల్ లో పరిస్థితి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నచ్చితే మద్దతు తెలుపు స్వాగతిస్తాం అని ఎమ్మెల్యేకు చురకలంటించారు. మున్సిపల్ పై పాలక మండలికి ఉండాలి ఎమ్మెల్యేలకు కాదు. సలహాదారులుగా మాత్రమే ఉండాలి అని హితవు పలికారు. మున్సిపల్ లో పనులు చేపట్టడంపై పాలక మండలి ఆధిపత్యం ఉండాలి. కాంగ్రెస్ పార్టీ పాలనలో పాలక మండలికి స్వేచ్ఛ నిచ్చినం అన్నారు.ఆరు సార్లు ఎమ్మెల్యేగా నేను ఏనాడు పాలక మండలి లో జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. మున్సిపల్ ఛైర్పర్సన్ స్వతంత్ర్యం గా వ్యవహరించాలన్నారు. యావర్ రోడ్డు విస్తరణ 1994 లో ఎన్నికలకు ముందు నా బాధ్యత నిర్వహించాలని అందరిని ఒప్పించి, మెప్పించి 60 ఫీట్లు విస్తరించిన అని గుర్తు చేశారు. యావర్ రోడ్డు అక్రమ నిర్మాణాలు అనుమతులకు భిన్నంగా నిర్మించుకున్న భవనాలు తొలగించమంటే పట్టించుకోవడంలేదని మాజీ మంత్రి ఆరోపించారు. కొత్త బస్టాండ్ వద్ద కోర్టు ఉత్తర్వులకు భిన్నంగా నిర్మించినవి తొలగించడంలో నోరుమేదపడం లేదన్నారు. రాజకీయం పదవి అంటే సేవ చేయాలని కోరుకుంటున్నాం. మీ లాగ జేబులు నింపుకుంటలేము అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం తెలియదు. మున్సిపల్ ఎన్నికల్లో టిక్కెట్లు పంచుకోవటానికి నీ సొత్తు కాదు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కు అన్నారు. జగిత్యాల మున్సిపల్ అభివృద్ధి పై ఏ చర్చ కైనా సిద్ధం. మీ లాగా జేబులు నింపుకోవడం కోవడం కాదన్నారు.

## కాళేశ్వరం బాధ్యులపై సిబిఐ వేగంగా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కదిలి పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు కావలసిన, ప్రభుత్వం చేయవలసిన పనులు సక్రమమైన రీతిలో చేయకపోవడం వల్లనే అన్ని రంగాల్లో వెనక్కి పోవాల్సి వచ్చింది అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా మోసం చేసిందన్నారు. లక్ష కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కాంట్రాక్టుల ప్రయోజనం కోసమే కట్టినట్లు అయిందని అన్నారు. గత ప్రభుత్వ అసమర్థత వల్ల అవినీతి వల్ల కట్టిన కొన్నాళ్లకే కూలిందన్నారు. అప్పటి ప్రభుత్వం ఇంత భారీగా ఖర్చు పెట్టడం వల్లనే ఇతర పథకాలకు నిధులు కరువయ్యాయని, కాంట్రాక్టర్ల లాభం కోసం ప్రాజెక్టులు కాకుండా ప్రజల కోసం కడితే బాగుంటుందని అన్నారు. కృష్ణా జలాల వాటాల విషయంలో కేసిఆర్ ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల నేడు వాటాల కోసం తలపడాల్సి వస్తుందని అన్నారు. జూరాల లో కట్టే బదులు శ్రీశైలం దగ్గరికి మార్చడం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా ఖర్చు పెరిగిందని, దాని వల్ల ఎంతో నష్టం జరిగిందన్నారు. నిధుల దుర్వినియోగం సహించరానిదని, ప్రజల డబ్బును ఇష్టం వచ్చిన రీతిలో కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం ఖర్చు చేయడం సరికాదన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు స్థల మార్పిడి వల్ల ప్రభుత్వ నిధులు ఎంత దుర్వినియోగం అయ్యాయో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బయటపెట్టాలని, ప్రజలకు వివరించాలని అన్నారు.

**- మిషన్ భగీరథ అవినీతి పై చర్చ జరగాలి...**

గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన మిషన్ భగీరథ పనుల్లో జరిగిన అవినీతిపై ప్రభుత్వం చర్చ చేయాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్మాణం అవసరం లేని చోట కూడా పాత వాటిని కూల్చి, కొత్తవి నిర్మించారని అన్నారు. ఒకరిద్దరి కాంట్రాక్టర్ల లాభం కోసం ప్రజల నిధులు కేసిఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేశారని అన్నారు. 10 సంవత్సరాల పాటు కృష్ణా జలాల వాటా కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేకుండా కేసిఆర్ ప్రభుత్వం సమయాన్ని వృధా చేసిందన్నారు. ఆంధ్ర ప్రాంతానికి లాభం చేకూరే విధంగా గత ప్రభుత్వ విధానాలు ఉండడం వల్ల నేడు వాటాల కోసం ఆయా ప్రభుత్వాలతో తలపడాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇదే విధమైన విధానాలు పునరావృతం అవుతాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 5 జనవరి 2026 3


# రాష్ట్ర చరిత్రలో మల్లుగారి గెలుపు సంచలనం

**- మల్లుగారి సేవా కార్యక్రమాలు చూసి బీసీ నాయకుడిగా గర్వపడుతున్న**

**- మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ-నర్సయ్య గౌడ్ లకు ఘన సన్మానం**

**- బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**సూర్య గంభీరావుపేట**



రాష్ట్ర చరిత్రలో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ- నర్సయ్య గౌడ్ గెలుపు సంచలనమని,అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నర్సయ్య గౌడ్ కుటుంబాన్ని చూసి బీసీ నాయకునిగా గర్వపడుతున్నానని బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్గా రికార్డు మెజారిటీ తో గెలిచిన మల్లు గారి పద్మ - నర్సయ్య గౌడ్ లను రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షమ సంఘం పక్షన శాలువ లతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ గంభీరావుపేట ప్రజలు మద్యం కు డబ్బులకు ప్రలోభ పడకుండా లొంగకుండా నిజాయితీగా, బ్యాలెట్ పేపర్ ఖర్చుతో ఓటు వేసి సర్పంచ్గా గెలిపించినందుకు ఇక్కడి ప్రజలకు పర్శ హన్మాండ్లు ధన్యవాదాలు తెలి పారు. మల్లు గారి నర్సయ్య గౌడ్ ఆధ్యాత్మిక రంగంలో సామాజిక సేవా కార్యకర్తగా, ప్రజా సేవలో, వృద్ధుల అనాధాశ్రమం వంటి విభిన్న రంగాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని వీరిని సన్మానించడం హర్షణీయం అని పర్శ హన్మాండ్లు అన్నారు. ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటే భవిష్యత్తులో తప్పకుండా కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మల్లు గారి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ... బీసీ బిడ్డగా రాష్ట్రంలోనే అత్యధికమైనటువంటి మెజార్టీ నిజాయితీ ఓట్లతో గెలిచిన సందర్భంగా పర్శ హన్మాండ్లు అభినందించి సన్మానం చేసినందుకు హృదయ పూర్వకమైనటువంటి ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాల కాలం నుండి బీసీ సంక్షమం పట్ల బీసీల హక్కుల కొరకు నాయకత్వం వహిస్తూ ఈ ప్రాంతంలో బీసీల ఎదుగుదలకు సహకారాన్ని కచ్చితంగా అందిస్తూ బీసీ బిడ్డలకు అండదండగా ఉంటున్న బీసీ ఉద్యమ నేత పర్శ హన్మాండ్లు అని, భవిష్యత్‌లో బీసీ హక్కుల కోసం కలిసి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బీసీ సంక్షమ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు కంచర్ల రాజు, నాయకులు అక్క పెల్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్,యువ నాయకులు నల్ల శ్రీకాంత్, గంభీరావుపేట బీసీ యువజన సంఘం అధ్యక్షలు ఎలక రాజు,సందీప్,మహేష్ పాల్గొన్నారు.

# పాఠశాలలోని భారీ చెట్లు నరికివేత

**- ఏళ్లనాటి నుంచి నీడనిస్తున్న 20 పైగా పెద్ద పెద్ద వృక్షలు నరికివేత**

**- గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకుంటున్నట్లు స్థానిక ప్రజలలో చర్చలు**

**- ఎలాంటి తీర్మానాలు లేదంటు, సెలవులో ఉన్నానంటూన్న సెక్రటరీ**



**సూర్యముస్తాబాద్**



పాఠశాలలో అభివృద్ధి,పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుండగా.. క్షత్రస్థాయిలో మాత్రం అధికారులు,ప్రజా ప్రతినిధులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు.పచ్చదనం కోసం చెట్లను పెంచకపోగ ఏళ్ల నాటినుంచి నీడనిస్తున్న పెద్దపెద్ద వృక్షలను నరికి వేస్తున్నారు. మండల పరిధిలోని తెర్లమద్ది మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో ఏళ్ల క్రితం నాటిన చెట్లు భారీగా పెరిగాయి.ఈ చెట్ల కారణంగా పాఠశాల ఆవరణలో చల్లగా ఉండడంతో పాటు ఆహ్లాద వాతావరణం ఏర్పడుతుంది. ఉపాధ్యాయులు కొన్ని సమయాలలో పిల్లలకు ఈ చెట్ల క్రిందనే పాఠాలు బోధించేవారు.స్థానికంగా కొంతమంది కలిసి 20కి పైగా పెద్ద పెద్ద వృక్షలను నరికి గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకున్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై సెక్రెటరీని అడగగా గ్రామపంచాయతీ తరపున ఎలాంటి తీర్మానం చేయలేదని,తాను పది రోజుల నుంచి సెలవులో ఉన్నట్టు తెలిపాడు.ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డిను ఈ విషయంపై వివరణ కోరగా తనకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని, పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి వివరణ ఇస్తానని తెలిపారు. మరోసారి ఈ విషయంపై వివరణ కొరకు ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డికి ఫోన్ చేయగా సమా ధానం ఇవ్వకుండా ఫోను లిఫ్ట్ చేయకపోవడంతో స్థానిక ప్రజలలో అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెట్లు నరికిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానించిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ బిసి కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక అయిన సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్, 6వ వార్డు సభ్యులు ఎడపెల్లి నవ్య భూమేష్, 7 వ వార్డు సభ్యులు కట్ట జగదీష్ వర్ధన్‌లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని యూత్ తరపున కోరరు.ఈ కార్యక్రమంలో బిసి కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎర్ర గిరిధర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ కె. గౌషాత్, జనరల్ సెక్రటరీ బి.ప్రదీప్, క్యాషియర్ జి.వెంకటేష్ యూత్ సభ్యులు డి.సంజీవ్, ఎస్.కె. షాదుల్, సిహెచ్. మనోజ్ జె. ప్రదీప్, వి.సాయి ప్రణయ్, నిఖిల్ ,ఎస్.సాత్విక్, యు. శశాంక్, ఎస్.కె సాబిర్, ఎ. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొత్తూరులో మండల వ్యవసాయాధికారికి ఘన సన్మానం

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలో రైతులకు సేవలందించిన మండల వ్యవసాయ శాఖ అధికారి సురేష్ రెడ్డి కర్నూలు జిల్లా నంద్యాలకు బదిలీపై వెళ్లగా అదివారం మండలం లోని పొత్తూరు గ్రామంలో రైతులు, డీలర్ల ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఘన సన్మానం చేశారు. ఈ సమావేశ సంధర్భంగా మఖ్య అథితిగా మాజీ ఎంపిపి వుట్కూరి వెంకట రమణా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ రోండ్ల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కట్ట వెంకట్ రెడ్డిలు, డీలర్స్ అసోసియేషన్ ఉప్పుల వేణు, మామిడి రాములు హాజరై ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పొత్తూరు, ఇల్లంతకుంట, గాలిపల్లి తదితర గ్రామాల డీలర్స్, రైతులు పాల్గొన్నారు.వ్యవసాయ అధికారి తన స్వంత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా నంధ్యాలకు బదిలీ అయ్యారు. ఇల్లంతకుంటలో వ్యవసాయ విస్తీర్ణ అధికారుల ఆధ్వర్యంలో ఏఓ ను సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఏఇఓ గంగ, అర్చన, లతశ్రీ తదితరులున్నారు.

## ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సంక్షమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం ఆటో నడుపుతూ సర్పంచిగా గెలుపొందిన ఆటో డ్రైవర్ కు మరియు అలాగే కొంతమంది సర్పంచులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, చాంద్ పాషా, కంచర్ల గ్రామ సర్పంచ్ దేవరాజు, అరుణ్ కుమార్, పార్టీ నాయకులు ఆటో యూనియన్ అధ్యక్షుడు గొడుగు సంజీవ్, ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు లింబాద్రి ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబులపూర్ సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మరెడ్డికి అంబేద్కర్ సంఘ సభ్యులకు సన్మానం

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ వికృతి స్నేహా లక్ష్మరెడ్డిని అదే గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షలు గుండేటి ప్రశాంత్ ఆధ్వర్యంలో సన్మానం ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వాంచారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘశీ అధ్యక్షలు గుండేటి ప్రశాంత్, ఉపాధ్యక్షలు వేణు, మంద రవీందర్,కొమురయ్య, గుండేటి ప్రవీణ్, సంపతి చంద్రయ్య,మంద శంకర్, పృధ్విరాజ్,గుండేటి శరత్, యువకులు వున్నారు.

## నీటి పైపులైన్ లీకేజీల మరమ్మతు

**- సమస్యకు పరిష్కారం చేసిన సర్పంచ్ నరేష్**

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామం ఎస్సీ కాలనీలో నీటి పైపులైను లీకేజీ పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ పరిశీలించి, దగ్గర ఉండి పైపు లైను పనులు పూర్తి చేయించారు. పనులు పూర్తి చేయించిన నూతన సర్పంచ్ పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పొత్తూరు విద్యుత్ స్థంబాలు, లైన్ల సమస్యలను తీరుస్తా

**- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పోత్తూరు గ్రామంలో రైతులకు ఇబ్బందులు ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను,గ్రామశీ లోని మెయిన్ రోడ్డుపైన ఉన్నటువంటి స్థంబాల సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు హామీ ఇచ్చారు. ఆదివారం పొత్తూరు గ్రామంలో సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ సిద్ధశీ వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డిలుకలిసి లూజు లైన్‌లను, విద్యుత్ స్థంబాల గూర్చి పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ త్వర లోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్, ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, వార్డు సభ్యులు, తోడేటి సతీష్, దయ్యాల పావని చంద్రమౌళి, నాయకులు పట్నం మహేందర్, సిద్ధం సాగర్,గుంటి మధు, కట్టా సాయి కిరణ్,గోదే బీరయ్య, పట్నం శ్రీనివాస్, గోదే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 5 జనవరి 2026 4


## పనులు కావాలంటే ప్రదక్షణలు చేయాల్సిందే

**- అన్నదాతలకు అందని ఇంచార్జ్ సర్వే‌ః సార్ - డిప్యుటేషన్‌లో డిప్యూటీ తహశీల్దార్**

**- ఇద్దరికి బదులు ఒక్కరే ఆర్ఐ - సీనియర్ అసిస్టెంట్ సీటు ఖాళీ - తహశీల్దార్ కార్యాలయాన్ని వేదిస్తున్న సిబ్బంది కొరత**

**సూర్య మల్లాపూర్**

మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలు పనులపై వస్తున్న ప్రజలకు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ నెల‌ల తరబడి ప్రదక్షణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్వేయర్, డిప్యూటీ తహశీల్దార్, ఒక ఆర్ఐ,సీనియర్ అసిస్టెంట్ స్థానాలు ఖాళీ వుండడంతో మండల ప్రజలకు రెవెన్యూ సేవలు అందడం లేదు. భూముల సర్వే కోసం రైతులకు ఎదురు చూపులే మిగులుతున్నాయి. తమ వ్యవసాయ హద్దులను నిర్ధారించాలని, కొలతల్లో వచ్చిన తేడాలను సవరించేందుకు సర్వే చేయాలని చలాన్లు చెల్లించి దరఖాస్తు చేసుకున్న రైతులు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ నెలల తరబడిగా కాళ్ళు అరిగేలా తిరుగుతున్నప్పటికి ఫలితం లేకపోయింది. అన్నదాతలకు ఇంచార్జ్ సర్వేయర్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో




భూ సర్వే చేయాల్సిన పెండింగ్ దరఖాస్తులు 40కి పైనే పేరుకుపోయాయి. అయితే ఎప్పు డెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త సర్వేయర్ల ట్రైనింగ్ పీరియడ్ పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం మండలాల వారిగా పోస్టలను భర్తీ చేయలేదు. ఇది ఇలా వుంటే డిప్యూటీ తహశీల్దార్‌ని డీటి సిఎస్ సివిల్ సప్లై అధికారిగా మెట్‌పెల్లికి డిప్యుటేషన్ వేసి నెలలు గడుస్తున్నా మల్లాపూర్ మండలానికి మరో డిప్యూటీ తహశీల్దార్ ని భర్తీ చేయలేదు. దీంతో తహశీల్దార్ లేని సమయంలో ఇంచార్జ్‌గా వ్యవహరించాల్సిన డిప్యూటీ తహశీల్దార్ కూడా లేకపోవడంతో రిజిస్ట్రేషన్, పలు సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కోసం వస్తున్న ప్రజలు నిరాశకు గురవుతున్నారు. మండలానికి ఇద్దరు ఆర్ఐ లు వుండాల్సి వుండగా ఒక్కరు మాత్రమే (ఆర్ఐ-2) రెండు సంవత్సరాలుగా అటూ ఫీల్డ్ వర్క్ ఇటు కార్యాలయంలో విధుల పని భారంతో నెట్టుకొస్తున్నారు. ఆర్ఐ-1 పోస్ట్‌ని భర్తీ చేసేందుకు ఉన్నతాధికారులు పూనుకోవడం లేదు. సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ భర్తీ చేయక ఏనిమిది నెలలు గడుస్తోంది.. ఇలా నాలుగు పోస్ట్ ల ఖాళీలతో మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సిబ్బంది కొరత వేదిస్తుంది. జిల్లా అధికారుల జాప్యం మండల ప్రజలకు శాపంగా మారింది. అబశ్రీశ్రీ ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఖాళీ పోస్ట్ లను భర్తీ చేయాలని ప్రజల సమస్య లు పరిష్కారించే దిశగా రెవెన్యూ అధికారులను అందుబాటులోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రాయికల్ పట్టణ అభివృద్ధి చేసింది బి.ఆర్.ఎస్.

**- రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మళ్ళీ పార్టీ జెండా ఎగరాలి - జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణాన్ని అభివృద్ధి చేసింది బి.ఆర్. ఎస్. పార్టీ అని,రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మళ్ళీ పార్టీ జెండా ఎగరాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.రాయికల్ పట్టణంలో పట్టణ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ గా ఉన్న రాయికల్ ను



మున్సిపల్ చేసిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. బి.ఆర్.ఎస్. హయంలో వచ్చిన 25 కోట్ల రూపాయల నిధులతోనే ఇప్పటివరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల ఆయన ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పనులు కూడా చేయలేదని,తమ పార్టీ హయంలో అభివృద్ధి సంక్షమం రెండు కళ్ళ లాగ కొనసాగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, అమలు చేయని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేసి రాయికల్ పట్టణంలోనీ 12 వార్డుల్లో పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు మరంపెల్లి రాణి సాయి కుమార్, ఉదయశ్రీ లింగన్న,మాజీ కౌన్సిలర్‌లు తురగ శ్రీధర్ రెడ్డి,సాయి కుమార్, సువర్ణ శ్రీరాముల సత్య నారాయణ,మహేష్ గౌడ్,మాజీ కో ఆప్షన్ వనిత గణేష్,సోహెల్, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో నూతన కమిటి ప్రమాణ స్వీకారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం నూతన కమిటి ప్రమాణ స్వీకారం చేశారు. 2026 నుండి 2028 కాలపరిమితి గాను దేవాలయ నూతన కమిటిని ఫౌండర్ చైర్మన్ వద్ద గట్ల రాజన్న ప్రకటించారు. ఫౌండర్ చైర్మన్ వద్లగట్ల రాజన్న, మేనిజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, అధ్యక్షులు ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, కార్య నిర్వహణ అధికారి వొద్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుడిసె వెంకట్రాజం, గాలిపెల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి, వద్లగట్ల శంకర్, సహాయ కార్యదర్శి భారతాల రాజ సాగర్, కోశాధికారి వద్లగట్ల స్వాతి, సహాయ కోశాధికారి వద్లగట్ల గోపి గౌరవ అధ్యక్షులు రాజేష్ శర్మ, ముఖ్య సలహాదారులు గిరి నాగభూషణం, గుండేటి ధనుంజయ, తాట్ రామ చంద్రం గౌరవ సలహా దారులు బచ్చు రాజేందర్, గాజోజు రాజగోపాల్ చారి, కాసం విజయ్ కుమార్ గుప్త, మహిళా ధర్మకర్తలు ముత్యాల సుచరితా రెడ్డి, వొద్నాల లత, భారతాల గీత, అనుమల్ల లతా దేవిలు ప్రమాణ స్వీకారం చేశారు.



## కన్న తండ్రిని గెంటేసిన కొడుకు

**- ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్**

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన మేటకూరి కాంతయ్య అనే వృద్ధ తండ్రిని కన్నకొడుకు సురేష్, కోడలు మాధవి శనివారం రాత్రి తిట్టి బలవంతంగా ఇంట్లోంచి గెంటివేశారు.దీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు.తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయమే ఆ కొడుకు,కోడలు ఉంటున్న ఇంటికి హరి అశోక్ కుమార్ అసోసియేషన్ ప్రతినిధులతో వెళ్ళగా తలుపులు తీయక పోవడంతో వృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం 6 మాసాల జైలు శిక్షకు,జరిమానాకు గురవుతారని హరి అశోక్ కుమార్ హెచ్చరించడంతో తలుపులు తీశారు.అనంతరం వారికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో ఆ వృద్ధున్ని ఇంటిలోకి తీసుకెళ్లి క్షమాపణ చెప్పి, ఇక ముందు వెల్లగొట్ట మని పోషణ,సంరక్షణ చూసుకుంటామని సమ్మతి పత్రం అసోసియేషన్‌కు రాసిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజేన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథము, పి.సి. హన్మంత రెడ్డి,ఎమ్.డి.యాకూబ్,ప్రకాష్ రావు,కరుణ పాల్గొన్నారు.



## పేదలకు వరంః గృహజ్యోతిః పథకం

**- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహజ్యోతి పథకం పేదలకు వరం లాంటిదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలరెడ్డి అన్నారు. ఆదివారం నిర్మలా రెడ్డి జగిత్యాలలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల కోసమే కాకుండా అన్నీ వర్గాల సంక్షమానికి పాటు పడుతుందన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు కొన్ని లక్షల కుటుంబాలకు గృహజ్యోతితో ప్రయోజనం పొందారని వారికి త్వరలోనే సొంతింటి కళ నెరవేరబోతుందని ఇల్లులేని పేదలకోసం ప్రభుత్వం ఇప్పటికే వేలకోట్లు ఖర్చుచేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కే సిలిండర్,గృహాల్లో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిది వంటి సంక్షమ పథకాలతో దేశంలోనే తెలంగాణ ఆదర్శమని నిర్మలా రెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షమం రెండు కళ్లుగా భావించి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి వర్గం పనిచేస్తుందని ప్రజా సంక్షమమే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలరెడ్డి అన్నారు.

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్య,రాయికల్**




రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం పద్మశాలి సేవా సంఘం భవనంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సామల్ల గోపి,ఉపాధ్యక్షులు ఆడెపు రాము,కోశాధికారి బింగి మురళి,కార్యదర్శి జాప గంగాధర్,సలహాదారులుగా మచ్చరాజ గంగారం, స్వర్గం రాజారాం,ఆడెపు గంగాధర్, జక్కని పండరి ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు,మాజీ అధ్యక్షులు భోగరాజు,బైరి గంగాధర్ మధు,శ్రీనివాస్,రాజు,మహేష్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేయాలి

**- తెలంగాణ ప్రభుత్వం కంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బేష్**

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**సూర్య పెగడపల్లి**



రాష్ట్రంలోని హిందూ దేవాలయాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధిపత్యం చెలాయిస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిత్వ శాఖను వెంటనే రద్దు చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొండగట్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టీటీడీ ద్వారా నిధులు కేటాయించి కొండగట్టు అభివృద్ధికి తోడ్పడుతుంటే తెలంగాణ ప్రభుత్వానికి సోయి లేదని అలాంటప్పుడు దేవాదాయ ధర్మాదాయ శాఖను వెంటనే రద్దుచేసి దేవాలయాలపై ఆధిపత్యాన్ని హిందూ ధార్మిక సంస్థలకు లేదా పీఠాధిపతులకు అప్పజెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వచ్చి తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖల అసమర్థతను గుర్తు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోని మసీదులను చర్చిలను దేవాదయ ధర్మదాయ శాఖ పరిధిలోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖలకు వచ్చిన ఆదాయాన్ని ఇమాములకు మౌల్వీలకు పాస్టర్లకు జీతాల రూపంలో ఇచ్చినప్పుడు మసీదులకు చర్చిలకు చెందిన ఆదాయాన్ని హిందువుల గుళ్లలో పనిచేసే పూజారులకు ఎందుకు ఇవ్వడంలేదని సెక్యులరిజం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇటీవల ప్రభుత్వం జరిపిన కులగణన సర్వేలో తెలంగాణలో క్రైస్తవ కుటుంబాలు ఒక్కటి కూడా లేదని లెక్కలు చెబుతున్నాయని అలాంటప్పుడు చర్చిలకు నిధులు ఎందుకు మంజూరు చేస్తున్నారని ఇది ఓటు ఓటు బ్యాంకు రాజకీయాలకు పరాకాష్ట కాదా అని తెలంగాణ ప్రభుత్వానికి హిందువుల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న దేవాదాయ ధర్మాదాయ పరిధిలోకి మసీదులను చర్చిలను కూడా తీసుకూరావాలని డిమాండ్ చేశారు.

# సమ్మక్క సారలమ్మ జాతర కోసం ప్రత్యేక నిధులు

## - కోటి రూపాయలతో తారు రోడ్డుకు శంకుస్థాపన - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలం లోని హనుమంతునిపేట మెయిన్ రోడ్డు నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డుకు కోటి రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి తో



పాటు ఆలయాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు న్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడు తున్నామని పేర్కొన్నారు. జాతర కు వచ్చే భక్తుల కు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి, ఆలయ చైర్మన్ సుధాకర్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కనపర్తి సంపత్ రావు, పలు గ్రామాల సర్పంచులు నల్గొండ కుమార్, ఆరె సంతోష్, మల్లేశం, కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు, ఉప సర్పంచ్ మేకల కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన ఆచార్యులు బసవత్తుల మొగిలి స్వామి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని శ్రీ మద్విరాట్ వీరబ్ర హ్మేంద్ర స్వామి ఆల యంలో ఆచా ర్యులు బసవత్తుల మొగిలి స్వామి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,వార్డు సభ్యులను పుష్పహారాలు వేసి, శాలు వాలు కప్పి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆచార్యులు మాట్లా డుతూ గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి తగినట్లుగా పారదర్శకతవంత మైన పాలన అందించాలని, ప్రత్యేకించి బలహీన వర్గాలు, పేద ప్రజల సమస్యల తీర్చడంలో ఉదాహరణగా నిలవాలని సూచించారు. అలాగే ధర్మాన్ని కాపాడే విధంగా సామాజిక సమైక్యత, మానవీయ విలువల ను పెంపొందించే సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపుని చ్చారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, భక్తజనులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశలను నెరవేర్చేలా అభివృద్ధి పనులు, సంక్షమ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్తామని సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారులకు సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనన్న, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు జోనుగురి సుధాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఆల్వాల్ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు సంక్షమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## హాకా రైతు సేవా కేంద్రం ప్రారంభం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం కాసుల పల్లి గ్రామంలో నూతనం గా ఏర్పాటు చేసిన హాకా రైతు సేవా కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారం భించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావుని యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకు ంట విజయ రమణారావు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో ఎరువుల కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులకు మేలు చేయడమే ఒక రైతు బిడ్డగా తన ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి,ఆడెపు శ్రీనివాస్, కాపులపల్లి సర్పంచ్ మల్లేష్, రంగాపూర్ సర్పంచ్ గంట రమేష్, రాంపల్లి సర్పంచ్ సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందల సత్యనారా యణ రెడ్డి, పెద్దపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపా ధ్యక్షులు వెలిచాల రాకేష్, ప్రభాకరరెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకటరెడ్డి, శివాల శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, సాయిచం ద్,ఆవునూరి రాజేశం, శ్రావణ్ సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐత్ రాజపల్లి సర్పంచ్ భూమేష్ కు ఘన సన్మానం

**సూర్య - సుల్తానాబాద్**



మండలం లోని ఐత్ రాజపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన దీకొండ భూమేష్ కుమార్ ను 1990-91 బ్యాచ్ గర్రెపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, స్నేహితులు గజ మాల వేసి జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు మాట్లాడు తూ తమ తోటి మిత్రుడు భూమేష్ ఐత్ రాజపల్లి ఉప సర్పంచ్ గా, ఎంపీటీసీ గా, ప్రస్తుతం సర్పంచ్ గా గ్రామ ప్రజలకు సేవ చేయడం తమకు కెంతో గర్వకారణమని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో బైరాగోని విజయ లక్ష్మ, ఏ. భారతి, గీతా, వెంకన్న పటేల్, అడప శ్రీనివాస్, దేవరాజ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతరలో దుకాణాలకు వేలం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని హనుమంతునిపేట శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర లో దుకాణాలకు నేడు వేలం పాట నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు. ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో హాజరు కావాలని చైర్మన్, జాతర కమిటీ సభ్యులు తెలిపారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎంపీ కి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లోని కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధి లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, నాయకులు తోట రాజ్ కుమార్ లు ఆదివారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతి పత్రం అంద చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రం లో పలు అభివృద్ధి పనులకు కావలసిన మొత్తం రూ. అంచనా వ్యయం తో పాటు వాటి పరిపాలనను సభ్యుల నిర్వహణ అనుమతులు ఎంపీ నిధుల నుండి లేదా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి మంజూరు చేయించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను 30 పడకల ఆస్పత్రిగా అప్డేట్ చేసి బిల్డింగ్ ఏర్పాటు చేయా లని, కమాన్ పూర్ ఎక్స్ రోడ్ నుంచి జూలపల్లి ఓసీపీ -1 రోడ్డు వరకు రోడ్డు విస్తరణ చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, శ్రీ ఆదివరాహ స్వామి ఆలయ అభివృద్ధి పనులు మరియు వంటగది డైనింగ్ హాల్ ఏర్పా టుతో పాటు కమాన్ పూర్ నుండి గుడికి వెళ్లే రహదారి పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. కమాన్ పూర్ బస్ స్టాండ్ ,మరియు లైబ్రరికీ నూతన భవనం ఏర్పాటు కోరారు. పెద్ద చెరువుకు వెళ్ళు దారికి . రోడ్ తో పాటు కట్టను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ తో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఆ వినోద్ పత్రంలో పేర్కొన్నారు. దీనికిగాను ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించారు.

## రత్నాపూర్ సర్పంచ్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ను ఆది వారం సన్మానిం చారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో ఆమె గెలుపొందారు. ఈ సందర్భంగా రాంనగర్ కు చెందిన యువజన నాయకుడు అల్లెపు కళ్యాణ్ దంపతులు సర్పంచ్ ను శాలువాతో సన్మానించి, బోకే అందించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్యంపై అవగాహనకు మాటలు చాలవూ చేతలే కావాలి

### -గోదావరిఖని ఏసిపి మడత రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆరోగ్యంపై అవగాహనకు మాటలు చాలవూ చేతలే కావాలని గోదావ రిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ఆదివారం ఉదయం కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ తో పాటు పోలీస్ సిబ్బందిని వెంట బెట్టుకుని స్థానిక రహదారులపై ఏసిపి మడత రమేష్ ఉత్సాహంగా జాగింగ్ చేస్తూ ప్రజలకు ఆరోగ్యమే అసలైన సంపద అని స్పష్టమైన సందేశం ఇచ్చారు. నేటి పరుగుల జీవితంలో వ్యాయామం అనేది మాటలకే పరిమిత మవుతున్న తరుణంలో, పోలీసు అధికారులు స్వయంగా రోడ్డుపైకి రావడం విశేషం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు,మానసిక స్థైర్యం కూడా పెరుగుతుందని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. ప్రజా భద్రతే కాదు, ప్రజా ఆరోగ్యంపైనా పోలీస్ వ్యవస్థ బాధ్యత వహిస్తుందన్న భావనకు ఇది చక్కని ఉదాహరణ. అధికారుల ఈ ముందడుగు ప్రజలకు ప్రేరణగా నిలవాల్సిందే.

# సిపిఐది వందేళ్ల త్యాగాల చరిత్ర

- సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ
- సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి
- కరీంనగర్‌లో అంబరాన్నంటిన సిపిఐ వందేళ్ళ సంబరాలు

**సూర్య, కరీంనగర్**

భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రస్థానంలో ప్రజాపోరాటాలు,ఉద్యమాలు, నిర్భంధాలు త్యాగాలతో కూడిన చరిత్ర అని, ప్రజల పక్షన నిలబడి కొట్లాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్‌లో ఆదివారం కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ శతవసంతాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ, బహిరంగ సభకు పల్లా వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగరంలోని సర్కస్ గ్రౌండ్ నుండి భారీ ర్యాలీ రెవెన్యూ గార్డెన్ వరకు సాగింది. అనంతరం రెవెన్యూ గార్డెన్ లోజిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26తో వందేళ్లు పూర్తి చేసుకుందని, ఈ దేశంలో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొదట పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని వెంకట రెడ్డి గుర్తు చేశారు. దేశంలోని అన్ని రంగాల్లోని ప్రజలను ప్రజాసంఘాలను ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో బాగస్వాములను చేసిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు స్వాతంత్ర్య పోరాటంలో బాగస్వాములైనారని, కానీ నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజేపి పార్టీ... ఆ పార్టీ నాయకులు అప్పుడు లేరని అన్నారు. ఆర్ ఎస్ఎస్ మాత్రం కమ్యూనిస్టు పార్టీ కంటే ఆరు నెలల ముందు ఆవిర్భవించిందని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట అనంతరం తెలంగాణాలో రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మొయినోద్దీన్ లాంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలంగాణ సాయిధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రాంతంలోని గ్రామాలను వెట్టి నుంచి విముక్తి చేసి లక్షల ఎకరాలు పంచిన



చరిత్ర సిపిఐకుందని అన్నారు. ఆ పోరాటంలో వేల మంది కార్యకర్తల ప్రాణాలను త్యాగం చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీదన్నారు. సాయిధ పోరాటానికి వణికి పోయిన పెత్తందారులు, భూస్వాములు,నిజాం తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో విలీనం చేశాడని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రయోజనాలు, ప్రజా సమస్యల పరిష్కారం ఎంతగానో క్రుషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయాకరణ, రాజభరణాల రద్దు వంటి కార్యక్రమాలు సిపిఐ పోరాటాల ఫలితంగానేమ అమలయ్యాయన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలోని బ్యాంకులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. కమ్యూనిస్టుల సూచనతో ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉపాధి చట్టంలో సవరణలు చేసి రాష్ట్రాలపై భారాన్ని మోపుతుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యధాతదంగా కొనసాగించాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో కమ్యూనిస్టు పార్టీ పాత్ర గొప్పదని అన్నారు. తెలంగాణ సాయిధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర... 3500 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర.. 4500 మంది ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర ఏ పార్టీకి లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాంటలో కరీంనగర్ కు ప్రత్యేక స్థానముందన్నారు. అనభేరి ప్రబాకర్ రావు లాంటి వాళ్లు పేదల పక్షన కొట్లాడి తన ప్రాణాలను ఫణంగా పెట్టి అమరుడైనారని గుర్తు చేశారు. ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమైతేనే దేశంలో ప్రత్యామ్నాయం కాగలమన్నారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సందర్భంగా కమ్యూనిస్టులు, ప్రజాస్వామిక వాదులు ఏకం కావాలని కోరారు. అప్పుడు ఈ దేశంలో మార్పు తప్పకుండా వస్తుందన్నారు. నరేంద్రమోడి అధికారంలో వచ్చాక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారు. కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయమైందని, సమసమాజస్థాపన కోసం.. దోపిడి రహిత సమాజం కోసం పార్టీ శ్రేణులు క్రుషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ సంఖ్యలో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సదానందం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహా, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందే స్వామి, పొన్నగంటి కేదారి, శంకర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్రెడ్డి, కోయడ సృజన్ కుమార్, బోయిన అశోక్ న్యాలపట్ల రాజు, నాగెల్లి లక్ష్మరెడ్డి, గూడెం లక్ష్మ, బత్తుల బాబు, బోయిన తిరుపతి,పిట్టల సమ్మయ్య, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, బండ రాజిరెడ్డి, గోవిందుల రవి, కొట్ట అంజలి, ఉమ్మెత్తల రవీందర్ రెడ్డి, కళ్యాణ్, చో క్కల శ్రీశైలం,గజ్జలయ్య, మౌలానా, మచ్చ రమేష్, బ్రాహ్మణపల్లి యుగంధర్, రామారావు వెంకటేష్, సుజాత,లక్ష్మ మమత, బిర్లా రమ, స్వాతి, పైడిపల్లి వెంకటేష్, బోయిని పటేల్, తదితరులు పాల్గొన్నారు.




## నర్సింగాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

- 250 మందికి పరీక్షలు

**సూర్య, వీణవంక**



ప్రజల ఆరోగ్యమే రక్షణగా వీణవంక మండలం నర్సిం గాపూర్ గ్రామం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబి రానికి విశేష స్పం దన లభించింది. శ్రీ హరి హర క్షత్ర పోషణ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ సభ్యులు పత్తి దిలీప్ రెడ్డి (తండ్రి సరోత్తం రెడ్డి) ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. జమ్మికుంటకు చెందిన వేద ఐ, ఈ.ఎన్.టి హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 250 మంది గ్రామస్థులు వైద్య సేవలను వినియోగించుకున్నారు. కంటి చూపు సమస్యలతో బాధపడేవారికి ఉచితంగా కంటి అద్దాలు, చుక్కల మందులు, అవసరమైన మందులను పంపిణీ చేశారు. చెవి, ముక్కు, గొంతు సమస్యల కొరకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఎన్.టి ఎండోస్కోపీ పరీక్షల అవసరం ఉన్న వారికి 50 శాతం రాయితీని ప్రకటించారు. ?ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. వెంకట్ సాయి నేత్ర, డాక్టర్ ఎస్. నికిత, డాక్టర్ టి. సురేష్ బాబు తమ సేవలను అందించారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలతో పాటు ట్రస్ట్ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆరోగ్య సేవే లక్ష్యంగా సాగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ట్రస్ట్ సభ్యులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పద్మనాయక వెలమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన చల్మెడ

**సూర్య, కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఏసి కన్వెన్షన్ హాల్ నందు పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో రూపొందిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా..వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ వైద్య విద్య సంస్థల అధినేత చల్మెడ లక్ష్మనరసింహారావు హాజరై వెలమ సంఘం బాధ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన లక్ష్మనరసింహారావుకు. వెలమ సంఘం సభ్యులు కలసి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్ర మాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఒకవైపు సేవ కార్యక్రమాలు చేస్తూనే..సంఘం బలోపేతానికి కృషి చేయాల్సిందిగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో చల్మెడ లక్ష్మనరసింహారావుతో పాటు కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం ఉపాధ్యక్షులు గండ్ర సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి చీటీ ప్రకాష్ రావు,కార్యవర్గ సభ్యులుజువ్వాడి అనిల్ కుమార్,వాల శంకర్ రావు, చిట్నేని మోహన్ రావు,సుంకిశాల సంపత్ రావు,జూపల్లి మాధవ రావు, చిట్నేని రఘురాం రావు,పల్లెపాటి వేణుగోపాల్ రావు, ఐల్నేని సుధాకర్ రావు, తాండ్ర అశోక్ రావు, గాండ్ర మంజుల, పలువురు వెలమ సంఘం బాధ్యులు వెలమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ల కాపర్ వైర్ దొంగతనం

**సూర్య, గంగాధర**

గంగాధర మండలం కోట్ల నర్సింపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాకతీయ కాలువలో వ్యవసాయ మోటార్ల కాపర్ వైర్లు దుండగులు దొంగిలించినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. వివరాల ప్రకారం గ్రామంలోని రైతులు తమ పొలాలకు సాగునీరు కొరకు కాలువలో అమర్చిన వ్యవసాయ మోటార్ల యొక్క కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం దొంగలించినట్టు సమాచారం అందగానే స్థలాన్ని పరిశీలించగా 12 మంది రైతులకు సంబంధించిన 12 వ్యవసాయ మోటార్ల యొక్క కాపర్ వైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్టు తెలిపారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- కేసు నమోదు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని ముత్తారం గ్రామ శివారులో ఆదివారం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ముత్తారం గ్రామానికి చెందిన కొల్లిపాక రాజ్ కుమార్ తండ్రి సంపత్ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నాడు. ఈ క్రమంలో ముత్తారం శివారులోని రహదారి వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించి, అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న శంకరపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. ఇసుక తరలింపునకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితుడి పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరశీ సక్సెస్

**సూర్య, హుజురాబాద్**




జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా ఆదివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించినట్లు హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు అన్నారు. ఈ శిబిరంలో ప్రభుత్వ కంటి వైద్యులు బొరగాల చొక్కయ్య వారికి కంటి పరీక్షలు నిర్వహించి పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలను నివారించడానికి స్పష్టమైన కంటి చూపు యొక్క ప్రాముఖ్యత అవసరమన్నారు. అందువల్ల డ్రైవర్లు తరచుగా తమ కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని, అశ్రద్ధ చేస్తే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కంటి చూపు లోపం వల్ల అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మత్తు పదార్థాలు, నిద్రలేమి వల్ల కంటి చూపుపై పడే ప్రభావం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హెూంగార్డు సురేష్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# విద్యారంగం ప్రైవేటీకరిస్తే సమాజం తిరోగమనమే

## - విజన్-2047 పచ్చి అబద్ధం

## - డిటిఎఫ్ విద్యా సదస్సులో ప్రొఫెసర్ కోదండరాం, ఎడిటర్ వేణుగోపాల్

**సూర్య, హుజురాబాద్**



విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలో ఉండి, ప్రజాతంత్రంగా అందించినప్పుడే సమాజంలో మార్పులు వస్తాయని, విద్యారంగం ప్రైవేటీకరిస్తే సమాజంలో తిరోగమనమేనని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో డిటిఎఫ్ విద్యా సదస్సు, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పలకల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ... నేడు విద్యారంగం తీవ్రమైన సంక్షభంలో కొట్టుమిట్టాడుతున్నదని, ప్రభుత్వ విద్యారంగం రోజురోజుకు కుచించుకుపోతుంటే, ప్రైవేటు, కార్పోరేట్ విద్యారంగం రోజురోజుకు విస్తరిస్తున్నదన్నారు. ఈ మార్పు సమాజానికి మంచిది కాదన్నారు. గత ప్రభుత్వం లక్షలాది కోట్ల నిధులు వెచ్చించి ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కారణంగానే నేటి ప్రభుత్వం ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించలేని స్థితి నేడు నెలకొన్నది అన్నారు.

**- విజన్ 2047 పచ్చి అబద్ధం**


**- ఎడిటర్ ఎన్. వేణుగోపాల్**

ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రభుత్వం తెచ్చిన తెలంగాణ రైసింగ్ - 2047 పచ్చి అబద్ధమని, ఈ సమ్మిట్‌లో విద్యారంగానికి అంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. గ్లోబల్ సమ్మిట్ లో లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయని చెప్పబడుతున్నప్పటికి వాస్తవంగా అందులో వేలకోట్ల రూపాయలు కూడా రాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మౌళిక సమస్యల గురించి ఆలోచించకుండా, తెలంగాణ రాష్ట్రాన్ని వ్యాపార దృక్పథంతో చూసే విధానాలు అవలంబిస్తున్నదన్నారు. ఈ కారణంగానే వివిధ ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనం, ప్రజల ఆస్తులు పెట్టుబడిదారుల పరం చేయబడుతున్నాయని అన్నారు. నాటి ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్-2020 పేరు మీద అరచేతిలో వైకుంఠం చూపించినట్లుగా, నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తెలంగాణ రైజింగ్ - 2047 పేరిట ప్రజల్ని భ్రమల్లో ముంచేత్తేటటువంటి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అన్నారు. దీని ద్వారా ప్రజలకు ఒరిగేదేమి ఉండదన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏవైనా, పార్టీలు ఏవైనా వాటి పాలకవర్గ స్వభావంలో మార్పు ఏమి ఉండదని, అవి ఎప్పుడు కూడా ప్రజలందరికి ఉపయోగపడే నిజమైన విద్య, ప్రజాతంత్ర విద్య అందించవని, ఎందుకంటే విద్య ద్వారా ప్రశ్నించే స్వభావం వస్తుందనే భయం పాలకులకు ఎప్పుడూ ఉంటుందన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఒక ప్రైవేటు పారిశ్రామికవేత్తను ఛాన్సలర్‌గా చేయడంలోనే ప్రభుత్వ విద్యపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతున్నదన్నారు. విద్యా రంగానికి బడ్జెట్ లో కేటాయింపులు పెంచకుండా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా ప్రయోజనం శూన్యం అన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పేరుకుపోబడి ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఇదే రీతిలో సాచివేత ధోరణి ప్రదర్శిస్తే ఉపాధ్యాయులను ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈశ్వర్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో ఉపాధ్యాయ విద్యారంగ ఉద్యమంలోనే కాకుండా తెలంగాణ ఉద్యమంలో, అనేక సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నారు. వారు ఉద్యోగ విరమణ తర్వాత కూడా విద్యారంగ, సామాజిక ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, న్యాయవాది ముక్కెర రాజు, జేఏసి అధ్యక్షులు ఆవునూరి సమ్మయ్య, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, చకినాల రామ్ మోహన్, సంపాదకులు డాక్టర్ ఎం. గంగాధర్, కార్యదర్శులు బి. శ్యామ్, అటుకుల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కవ్వ లక్ష్మరెడ్డి, కె. నారాయణ రెడ్డి, ఎం. రఘుశంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కే. చంద్రమౌళి, ఏ. సంజీవ రెడ్డి, డి. ఏసు రెడ్డి, బి. సదానందం, తూముల తిరుపతి,విద్యా పరిరక్షణ కమిటి నాయకులు వేల్పుల రత్నం, జన సాహితీ నాయకులు రవిశంకర్ శుక్ల, ఏ. గోవింద రావు, ఏ. తిరుపతి, జి. ఆదిరెడ్డి, వి. తిరుపతి, తంగెళ్ల సుదర్శనం, ఏ. రాజేశ్వర రావు, శ్రీరామ్, చక్రధర్, ఏబూసి శ్రీనివాస్, ఎం. సదానందం, దామోదర్, జయప్రద, గౌతమి, రామ్ కిరణ్, బండ శ్రీనివాస్, బేతి తిరుపతి రెడ్డి, సార్ల సంపత్, చిటికెన వేణు, అల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఈశ్వర్ రెడ్డి పై రాసిన ప్రత్యేక పుస్తక ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఘనంగా ఆయనను ఉపాధ్యాయులు సన్మానించారు.




## ఎలగందల్ మున్నూరుకాపు నూతన కమిటీ ఘన ప్రమాణ స్వీకారం

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామంలో మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన నాయకత్వానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడిగా గుర్రాల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా బోనాల సంపత్ ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షులుగా బోనాల నరేశ్, బోనాల శంకర్, సహాయ కార్యదర్శిగా పత్తి వేణుగోపాల్, కోశాధికారిగా పట్టెం లక్ష్మనారాయణ, ప్రచార కార్యదర్శిగా మిట్ట ఓదయ్యతో పాటు కమిటీ సభ్యులు తమ పదవులకు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుర్రాల చంద్రమౌళి మాట్లాడుతూ, మున్నూరుకాపు సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, విద్య, ఉపాధి మరియు సామాజిక అభివృద్ధికి కృషి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామంలో సంఘ ఐక్యతను పెంపొందిస్తూ, అవసరమైన ప్రతి విషయంలో సభ్యులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన సంఘ పెద్దలు, సీనియర్ నాయకులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘం భవిష్యత్తులో మరింత ప్రగతిపథంలో నడవాలని ఆకాంక్షంచారు.



## పారమిత పాఠశాల విజ్ కిడ్ 2025-26 కాంటెస్టుకి విశేష స్పందన

**సూర్య కరీంనగర్**



స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్‌కి విద్యార్థులు,వారి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కాంటెస్ట్‌ని 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న పారమితేతర విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 3500కి పైగా విద్యార్థులు ఈ పరీక్షని రాసారు. ఈ విజ్ కిడ్ కాంటెస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము పిల్లలను మ్యాథ్స్, సైన్స్ విభాగాలలో ప్రోత్సాహించడానికి మరియు వారిలోని ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుంది. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతి నుండి పదిమంది విద్యార్థులకు నగదు బహుమతి,ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేయబడుతాయి. అన్ని తరగతులకు కలిపి మొత్తం నగదు పురస్కారం 4 లక్షల రూపాయలను అందజేస్తామని పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులలో సమగ్ర అబివృద్ధిని, నేర్చుకోవాలనే ఆసక్తిని,ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఈ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు మరియు ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓటర్ల తారుమారుకు బీజేపీ, బీఆర్ఎస్ బాధ్యత

**సూర్య కరీంనగర్**

గత పదేళ్లుగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో కొంతమంది బీజేపీ, బీఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్ల ప్రోద్భలంతోనే ఓటర్ల తారుమారు జరిగిందని మారుతి నగర్ 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఓటమి భయంతోనే బీజేపీ, బీఆర్ఎస్ నేతలు గ్రామీణ ప్రాంతాల ఓటర్లను నగరంలో చేర్చడం, ప్రత్యర్థుల ఓట్లను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారానికి కాంగ్రెస్ ప్రభుత్వం లేదా జిల్లా కలెక్టర్‌ను బాధ్యులుగా చేయడం సరి కాదని, కాంగ్రెస్ హయాంలో జరిగిన ఎన్నికలు అన్నీ స్వచ్ఛంగా జరిగాయని ఆయన స్పష్టం చేశారు.



## 45వ డివిజన్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని 45వ డివిజన్‌లో అజీమ్ నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్ డా. వి. నరేందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే పండుగగా ముగ్గులు ఇంటికి శ్రేయస్సు, శుభాన్ని తీసుకొస్తాయని తెలిపారు. విజేత మహిళలను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకొస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో మొదటి బహుమతి జే. సరితకు రూ.5,000, ద్వితీయ బహుమతి అరుణకు రూ.3,000, తృతీయ బహుమతి మమతకు రూ.2,000 నగదు బహుమతులు అందజేశారు. పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహకంగా చీరలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, విద్యావేత్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీకి ఘన నివాళి

**సూర్య కరీంనగర్**



వికలాంగుల కాలనీలో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బ్రెయిలీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులకు అక్షర ప్రదాతగా బ్రెయిలీ వేలాది మందికి విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి జీవితాల్లో వెలుగు నింపారని కొనియాడారు. వికలాంగత అడ్డంకి కాదని, నిర్లక్ష్యమే అసలైన అడ్డంకి అని పేర్కొంటూ బ్రెయిలీ ఆశయాల సాధనకు ఉద్యోగ సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండవ డివిజన్ ఓటరు జాబితాను సరి చేయాలి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ డివిజన్ ఓటరు జాబితాకు సంబంధించి అనేక పొరపాట్లు, తప్పిదాలు జరిగాయని, వెంటనే ఇక్కడి డివిజన్ ఓటర్ జాబితాను సవరించడానికి తగిన చర్యలు చేపట్టాలని బిజెపి మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. డివిజన్లో తప్పుడుగా నమోదు చేసిన ఓటర్లను తొలగించాలని, రెండవ డివిజన్ సంబంధించిన ఓటర్లను మూడవ డివిజన్‌లో కలిపిన విషయంలో, సవరణలు చేపట్టాలని అందుకు సంబంధించి నాలుగు ప్రధాన అంశాలపై, పూర్తి వివరాలను తెలియజేస్తూ శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఆదివారం రోజున నగరపాలక సంస్థలో నాలుగు వినతి పత్రాలను శ్రీనివాస్ సమర్పించారు.

## గౌడ సంఘం అధ్యక్షునిగా కనకయ్య గౌడ్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా దూలం కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా దూలం శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా దూలం సురేష్ గౌడ్, కార్యదర్శిగా దూలం వెంకటేష్ గౌడ్, సభ్యులుగా దూలం గోపి, మద్ది గోపి, దూలం కిరణ్, దూలం రంజిత్, దూలం మహేందర్, దూలం అజయ్, గౌరవ అధ్యక్షునిగా దూలం సమ్మయ్య గౌడ్, సలహాదారులుగా రాపర్తి సంపత్, దూలం వీరయ్య, దూలం రాజయ్య, దూలం శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘల్‌ఘల్ వాహనాలు..

# జల్‌జల్ వెన్నుపూస...

కరీంనగర్ నగర రోడ్లపై ఇటీవల ప్రయాణించే వాహనదారులకు కొత్త అనుభవం ఎదురవుతోంది. వాహనం నడిపితే ఘల్‌ఘల్ శబ్దం, ప్రయాణం ముగిసేసరికి వెన్నుపూస నొప్పి తప్పడం లేదు. నగరంలోని ప్రధాన చౌరస్తాలు, మలుపుల వద్ద ఏర్పాటు చేసిన రంబుల్ స్ట్రిప్స్, రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు వాహనదారులకు తలనొప్పిగా మారాయి.వేగ నియంత్రణ కోసం ఏర్పాటు చేసినప్పటికీ, ఇవి పరిమితిని మించి ఎత్తుగా ఉండటంతో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు నష్టం వాటిల్లుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బండి డ్యామేజ్ కావడం, శరీరంపై తీవ్రమైన దెబ్బలు పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, ప్రమాణాలకు అనుగుణంగా రోడ్డు భద్రతా ఏర్పాట్లు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

- రంజిత్...సూర్య ఫోటో గ్రాఫర్







## తిమ్మాపూర్ మండలం ఆర్ఎంపి నూతన కార్యవర్గం ఘన ప్రమాణ స్వీకారం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం ఆర్ఎంపిల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం తేదీ 04-01-2026 (ఆదివారం) నాడు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సంఘ సభ్యులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా కల్లెం రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పంకెర్ల శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా చెన్నబోయిన రవి ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవాధ్యక్షులుగా కొండ స్వామి, ఎథిక్స్ కమిటీ చైర్మన్‌గా బండారుపల్లి లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా బొజ్జ ఎల్లయ్య, కొండా శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీలుగా రోడ్డ అజయ్, పల్లె తిరుపతి,ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా విరంగి శంకర్, కాల్వ సంపత్,చీఫ్ అడ్వైజర్లుగా శ్రీరాముల జనార్ధన్, ఎండి షాబీర్ నియమితులయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా బింగి శంకర్, పాశం నరసింహారెడ్డి, నీలం బాలరాజు, కొండబత్తిని అనిల్ కుమార్, మోదంపల్లి వెంకటస్వామి, బొజ్జ సంపత్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఫౌండర్స్ కాసం రవీందర్ రెడ్డి, అరుకాల సత్తయ్యతో పాటు జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన నాయకత్వం సంఘాన్ని మరింత బలోపేతం చేసి సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**- కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం నిరంతర ప్రక్రియ - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**

పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రేకుర్తి డివిజన్ లో అంబేద్కర్ చౌరస్తా నుండి సమ్మక్క కు వెళ్లే రోడ్డు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. అనంతరం హుస్సేనీ పురా లో 33 వ డివిజన్ మరియు 32 డివిజన్ కొంత భాగం మెయిన్ రోడ్డు వరకు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు మరో 5 లక్షలతో ఇరువైపుల మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం నిరంతర ప్రక్రియ అని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలే శారని స్థానిక నాయకుల ప్రజల కోరిక మేరకు సుడా నిధులు మరియు ఇతర నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్య క్రమాలలో డిఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్,అజ్మల్ కాంగ్రెస్ నాయకులు రహ్మత్ హుస్సేన్,ఎండి తాజ్ ఆయా డివిజన్ల స్థానిక నాయకులు జక్కుల నాగరాణి మల్లేశ గౌడ్,ఎండి చాంద్,అస్తాపురం రమేష్,అస్థాపురం తిరుమల,షబానా మహమ్మద్, లయక్,సయ్యద్ ఖలీల్,ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి, చంద్రయ్య,ప్రవీణ్, గణేష్ ప్రసాద్ రెడ్డి,మహమ్మద్ భారీ, బషీర్, మాసూమ్ ఖాన్,ముల్కల కవిత,షెహన్నా,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ గృహంలో అయ్యప్ప పూజ...రూ.5016 విరాళం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు గృహంలో ఆదివారం అయ్యప్ప పూజ నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పలకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. వీరి దారి ఖర్చులకు సర్పంచ్ ప్రతిమ రూ.5016/- లు విరాళంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీరుకురి దత్తుప్రసాద్ రావు-ప్రవీణ, కొప్పుల రవీందర్ రావు-అనిత, పల్లె అమర, పల్లె తిరుమల రావు-మంజుల, కందుకురి అవినాష్- సాధ్విక, భారీగా అయ్యప్ప లు పాల్గొన్నారు.

# ఖనిలో నాణ్యత లేని మాంసం విక్రయదారులపై చర్యలు ఏవి..?

**సూర్య-గోదావరిఖని:**

వాస్తవంగా అక్రమ వధశాలలు, మాంసం కల్తీ నియంత్రణ, నాణ్యతలేని మాంసం వంటి వాటిపై చర్యలు తీసుకోవడం ఒక శాఖ పని కాదు. వెటర్నరీ, ఫుడ్ సేఫ్టీ, పోలీస్, మున్సిపల్ శాఖలు కలిసి చట్టబద్ధంగా, ఆధారాలతో చర్యలు తీసుకోవలసి ఉండగా ఎవరికి వారు ఆ పని తమదు కాదు అంటూ అనుకోవడంతో ప్రజారోగ్యం గాలికి వదిలేసినట్లు అవుతోంది. ప్రజల ఆరోగ్యం పై కనీస బాధ్యత కూడా లేకుండా జిల్లా అధికార యంత్రాంగం వ్యవహరిస్తుందని ఆరోపణలు లేకపోలేదు. నాణ్యతలేని, రోగాల బారిన పడిన వాటిని విక్రయిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారంటూ నిత్యం ప్రజలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ అధికారులు మామూలుగా తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజల ఆహారం కోసం వధించే జీవాలు ఆరోగ్యంగా ఉన్నాయా? లేదా రోగాలతో బాధపడుతున్నాయా? అని పరీక్షించే పశు వైద్యాధికారులు, పర్యవేక్షించాల్సిన పారిశుధ్య అధికారులు ఇక్కడ కాన రావడం లేదు. వాస్తవంగా స్లాటర్ హౌస్ లో గొర్రెలు, మేకలు, పొట్టేళ్ళ ను సంబంధిత వైద్యులు ధ్రువీకరించిన తర్వాత వాటిని వధించాల్సి ఉంటుంది. తర్వాత ఆ మాంసం పై వైద్యుల నుంచి ధ్రువీకరణ(ముద్ర) పొందాలి. ఆ మాంసాన్ని ఒకరోజు వ్యవధిలో అమ్మాలి. కానీ ఇక్కడ ఇటువంటి నిబంధనలు ఏమీ అమలు కావడం లేదు. స్లాటర్ హౌస్ నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని ఇటీవల రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంబంధిత కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేసింది. అంటే ఇప్పట్లో స్లాటర్ హౌస్ అందుబాటులోకి వచ్చే అవకాశాలు లేవు అనేది ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. స్లాటర్ హౌస్ లేకపోవడంతో మాంసం విక్రయించే దుకాణాలకు సమీపంలోనే వధశాలను ఏర్పాటు చేసుకుని మున్సిపల్ డ్రైనేజీ లోనే వధించిన తర్వాత వెలువడే పదార్థాలను పడవేస్తున్నా మున్సిపల్ అధికారులకు సోయి లేదు. ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఒక మాంసం దుకాణంలో మేకపోతు లేదా గొర్రెపోతు వధించి ముందు దానికి సంబంధించిన మాంసాన్ని దుకాణం ముందు వేలాడదీస్తారు. ఈ మాంసాన్ని చూపిస్తూ పదుల సంఖ్యలో మేకలు, గొర్రెలను, జబ్బు పడ్డ వాటిని కోసి మేకపోతు, పొట్టేలు మాంసం అని ఏమార్చి ఇస్తున్నా అడిగేవారు లేరు. ఒకవేళ ఎవరైనా అడుగుదామని ముందుకు వస్తే పబ్లిక్ లో పరువు పోతుందని వెనుకడుగు వేస్తున్నారు. అనారోగ్యం పాలైన వాటిని తక్కువ ధరకు తీసుకొచ్చి అమ్ముతుండడంతో డబ్బులు పోసి జబ్బులు కొనుకుంటున్నారు రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు. తెలంగాణ రాష్ట్రంలో అక్రమ వధశాలలు, నాణ్యత లేని మాంసం, మాంసం కల్తీపై వర్తించే ఖచ్చితమైన చట్టాలు, శిక్షలు ఉన్నాయి. మున్సిపాలిటీ నుండి అనుమతి లేకుండా అక్రమంగా వధశాల ఏర్పాటు చేస్తే సెక్షన్ 11 నివారణ అండ్ క్రూరత్వానికి వ్యతిరేకంగా జంతువుల చట్టం, 1960 ప్రకారం జంతువులపై అమానుష ప్రవర్తన, అక్రమ వధ క్రింద కఠినమైన శిక్షలు ఉన్నాయి. మొదటి తప్పు క్రింద రూ.10 వేల నుండి రూ.50 వేల వరకు జరిమానా, మళ్లీ అదే తప్పు చేస్తే జరిమానా తో పాటు మూడు నెలల వరకు జైలు శిక్ష ఉంటుంది. మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీ నుండి అనుమతి లేకుండా వధశాల నడిపితే ఆ దుకాణాన్ని సీజ్ లేదా సీల్ చేయడంతో పాటు రూ.50 వేల వరకు జరిమానా విధించి లైసెన్స్ రద్దు చేస్తారు. అంతేకాకుండా పోలీసులు పబ్లిక్ న్యూసెన్స్ కింద ప్రజల ఆరోగ్యానికి హానికరమైన చర్య గా భావించి కేసులు నమోదు చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో చనిపోయిన, అనారోగ్యాలకు గురైన జంతువుల మాంసాన్ని విక్రయించడం, ఒక మాంసానికి బదులుగా మరొక మాంసం అమ్మకాలు జరిపే వారి దుకాణం లైసెన్స్ రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదవుతాయి. ఇంతటి కఠినమైన చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో ఆ పెరుమాళ్ళకే ఎరుక. ఇప్పటికైనా వెటర్నరీ, మున్సిపల్, పోలీస్ అధికారులు సంయుక్తంగా ప్రతి దుకాణం వద్ద వెలసిన అక్రమ వధశాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తేనే నాసిరకం మాంసం విక్రయానికి అడ్డుకట్ట వేసిన వారవుతారని పలువురు మాంసం ప్రియులు భావిస్తున్నారు. చట్టబద్ధమైన మాంసం దుకాణం వారు మున్సిపల్ లైసెన్స్ బోర్డు, వెటర్నరీ హెల్త్ సర్టిఫికేట్, పరిశుభ్రత, ఫ్రిజ్ / కోల్డ్ స్టోరేజ్, బిల్ ఇవ్వడం జరుగుతుంది. ఇవి ఏమీ ఇవ్వడం లేదు అంటే అక్కడ అమ్ముతున్న మాంసం హానికరం అనే విషయాన్ని ప్రజలు గమనించాలని పలువురు కోరుతున్నారు.



# బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

**- ఎన్నారై సింగం ప్రసాద్ తో పాటు 100 మంది బీఆర్ఎస్ లో చేరిక - పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చల్మెడ**

**సూర్య కోనరావుపేట**

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసి రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మనరసింహారావు అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మల్కపేటలోని చల్మెడ క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ గ్రామానికి చెందిన ఎన్నారై సింగం ప్రసాద్ తో పాటు గ్రామానికి చెందిన 100 మంది యువకులు , మల్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకుడు ఎదురుగట్ల అంజయ్య గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరగా చల్మెడ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని



కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలంతా కేసిఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని ఆకా ంక్షస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా మండ లంలో మల్కపేట రిజర్వాయర్ నిర్మించి కాళేశ్వర జలాలను తీసుకువచ్చి లక్ష ఎకరాల మగానికి సాగునీరు అందించిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మల్కపేట రిజర్వాయర్ కు సంబంధించి కాలువలు కూడా పూర్తి చేయలేదని అన్నారు. అమలు కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంటెల్లి నాగరాజు,మాజీ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్ రావు,మాజీ ఎంపీపీ చంద్రయ్య,గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి,, సర్పంచులు స్వామిదాసు, నాయకులు మంతెన సంతోష్, జిన్న అనిల్,శ్రీనివాస్ గౌడ్, శరత్, భూమిరెడ్డి, వంగపల్లి శ్రీనివాస్,శివతేజ రావు, బొల్లారం తిరుపతి,ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరం పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా తెల్ల రవీందర్ ఎన్నిక

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గంను ఎన్నికల అధికారి తెల్ల అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తెల్ల రవీందర్, గౌరవ అధ్యక్షులుగా తెల్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా మచ్చ బాలరాజు,ప్రధాన కార్యదర్శిగా సబ్బని మహేష్, కోశాధికారిగా ఓడ్నాల అంజయ్య, కార్యదర్శిగా వేముల రవి కుమార్, సంయుక్త కార్యదర్శిగా తెల్ల లక్ష్మణ్, ముఖ్య సలహాదారులుగా తెల్ల అంజయ్య, వెంగళ కమలాకర్ కార్యవర్గ సభ్యులుగా భీమనాతిని ధర్మయ్య, చిప్ప శోభన్, వేముల లక్ష్మపతి, బూర లక్ష్మణ్, వేముల రాములు, గాలి చంద్రశేఖర్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తెల్ల రవీందర్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సభ్యులను అందరి సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. పద్మశాల హక్కుల కొరకు ఐక్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బూర రామకృష్ణ, తెల్ల భాస్కర్, బూర వెంకటేశ్వర్లు, తెల్ల సుధాకర్, బలరాం, గాలి ఆంజనేయులు, వార్డు సభ్యులు మచ్చ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో అలరించిన త్యాగరాజ ఆరాధనోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ తిరుపతయ్య బృందం**

**సూర్య మంథని**

మంథని పట్టణంలోని శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవకార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. వరంగల్ కు చెందిన సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తిరుపతయ్య, ఇతర సంగీత గురువుల ఆధ్వర్యంలో వారి శిష్య బృందం ఆలపించిన శ్రీ త్యాగరాజ కీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. మంథనిలో నిర్వహించిన ఈ 129వ శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిం దని మంథని సంగీత కళాశాలలో మృదంగం విధ్వాన్సులుగా విధులు నిర్వహిస్తున్న భీమా శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి కనకమాలక్ష్మ మాట్లాడుతూ మంథని మంచి భక్తికి, ఆరాధనకు నిలయమని ఈరోజు ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ ప్రతినిత్యం



సప్తహాలు, ఆలయాల్లో ఏక్కాహం, శ్రీ లక్ష్మ నారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాస భక్తి కార్యక్రమాలు, శ్రీ మహాలక్ష్మ ఆలయంలో నిర్వహించే కార్తీక మాసం భక్తి కార్యక్రమాలు, శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవములు ఈ ప్రాంత భక్తి ప్రవృత్తు లకు నిదర్శనం అన్నారు. వరంగల్లోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో ప్రొఫెసర్ వెంకటరమణ సంగీత ల ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహ కులు లోకే శరత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆలయ నిర్వాహకులు న్యాయవాది లోకే రాధా కిషన్ రావు, లోకే శరత్ లను వారు మొదట సన్మానిం చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవ గాయకుల బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ సంగీత విద్వాంసకులు వి లక్ష్మణాచారి, ఎం సృజన్, షణ్ముఖ ప్రియా, మధులిక, సంతోష్, యజ్ఞంభట్ల లక్ష్మరాజ్యం, శ్రీరంభట్ల నరహరి, అవధానుల శ్రీనివాస్, రామడుగు శారద, రామడుగు శ్రీనివాస్, గట్టు మాధవి, మారుపాక నిఖిలతో పాటు అవదానుల మధు, రావి కంటి మనోహర్, కాచే జగన్, మహావాది సతీష్ కుమార్, జంబోజి రాజేశం, కొల్లారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదారంగనాథ స్వామివారి కళ్యాణం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణం ఇటిక్యాల బైపాస్ రోడ్డులో పరమహంస పరివ్రాజకాచార్యులు జగదాచార్యు లు స్వాచార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ



రామానుజ జీయర్ స్వామివారి శిష్యులు, శ్రీరామానుజ పాదదాసు లు, వికాస తరంగిణి బాధ్యులు, శ్రీరాజరాజేశ్వర వెల్డింగ్ వర్క్ షాపు ప్రొపెటర్ దానవెని మమత-కృష్ణయాదవ్ ల నివాసంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం 20వ పాశురం రోజు శ్రీ గోదారంగనాథ స్వామి వారి కళ్యాణో త్సవం, అలాగే శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతమహోత్సవం భక్తిశ్రద్ధ లతో వేదపండితులు రాంగోపాల్ శర్మ పర్యవేక్షణలో వేదమం త్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. శ్రీరామానుజ పాదదాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జీయర్ స్వామివారి మంగళాశాసనాలు, శ్రీ గోదారం గనాథ స్వామివారి మరియు శ్రీ సత్యనారాయణ స్వామివారి దివ్యానుగ్రహాల ను పొంది తీర్థప్రసాదాలు, అన్నదానాలను స్వీకరించి పుణ్యఫలాలను అందుకున్నారు.

## ప్రెస్ క్లబ్ నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రెస్ భవన్ కు నిధులు కేటాయిం చాలని పాత్రికేయులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఆదివా రం వినతిపత్రం సమర్పించారు.



కమాన్ పూర్ మండలం జూలపల్లి కి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వచ్చిన సందర్భంగా పాత్రికేయులు బండ సాయి శంకర్ ,జబ్బర్ ఖాన్ , గాది బాలయ్య, దండేకృష్ణ లు కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రెస్ క్లబ్ అద్దె భవనంలో నడుస్తోందని తెలిపారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పాతబడ్డ బస్టాండ్ ను తొలగించి ఆ స్థానంలో రెండు ఫ్లోర్లు వేసి కింద ఫ్లోర్ లో బస్టాండ్, పైన ఫ్లోర్ లో ప్రెస్ భవన్ ఏర్పాటు చేయాలని కోరగా దీనికిగాను ఆయన సానుకూలంగా స్పందించారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందించిన మధుసూదన్ రెడ్డి

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామపంచాయతీ సిబ్బంది గా పనిచేస్తున్న కనుకం దుర్గమ్మ భర్త కుమార్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు.



వీరిది చాలా నిరుపేద కుటుంబం ఈమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే గోపాల్రావుపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి 25 కిలోల బియ్యం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇంకెవరైనా దాతలు మానవత్వంతో ముందుకు వచ్చి నిత్యవసర వస్తులు లేదా ధన రూపంలో మీకు తోచిన సహాయ సహకారాలు చేసే దాతలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతోకొంత మీ వంతు గా మేలు చేసిపుణ్యం కట్టుకున్న వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్లెం అంజయ్య పొన్నం వీరేశం గౌడ్ దాసరి అనిల్ దాసరి రవిశాస్త్రి సిపెల్లి తిరుపతి దాసరి కనకయ్య, సిపెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## పెద్దింటి అశోక్ కుమారుకు రాష్ట్రస్థాయి అలిశెట్టి స్మారక జీవిత సాఫల్య పురస్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంన అలిశెట్టి యాదిలో ప్రతియేటా జనవరి 12, 2026 అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి వేడుకల యందు అందించే రాష్ట్రస్థాయి అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ స్మారక జీవిత సాఫల్య పురస్కారానికి సిరిసిల్లకు చెందిన ప్రముఖ సినీ రచయిత పెంద్దింటి అశోక్ కుమార్‌కు అందజేస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు తెలిపారు. అలాగే కళాశ్రీ అలిశెట్టి సాహిత్య అవార్డ్స్ గాను ఉరిమల్ల సునంద ఖమ్మం, మెరుగు అనురాధ హన్మకొండ, లక్కరాజు శ్రీలక్ష్మ జగిత్యాల, కోరుకంటి శశికిరణ్మయి కరీంనగర్, మద్దెల ప్రభాకర్ జగిత్యాల, మాడురి అనిత సిరిసిల్ల, పొద్దుపోడుపు శంకర్ ముత్తరాం, తంగలపెల్లి నవీన్ కుమార్ మెటుపల్లి లకు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 11 ఆదివారం ఉదయం 11 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు కళాశ్రీ గుండేటి రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి మేధావులు, కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో నూతన సంవత్సరం రోజున ఒకే కుటుంబానికి చెందిన తండ్రి-కొడుకులు ఎరుకల రాజేశం, ఎరుకుల శ్రీకాంత్



ఇటీవల ఒకే రోజు వేరువేరు కారణాలతో మృతి చెందగా వారి కుటుంబా న్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తండ్రీఉకొడుకుల ఆకస్మిక మృతి తీరని లోటని అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయంపై అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడిని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయుడు బండ సాయి శంకర్ ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదివారం పరామర్శించారు. సాయి శంకర్ కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయిన విష యం తెలుసుకున్న గడ్డం వంశీకృష్ణ కమాన్ పూర్ మండలం జూలపల్లి లోని సాయి శంకర్ ఇంటికి వచ్చి పరామర్శించి ప్రమాద విషయాలను తెలుసుకున్నారు. ఆయన వెంట మాదాసు విజయ్,రవి పాల్గొన్నారు.



# పర్యావరణానికి నష్టం చేసే డంపింగ్ యార్డ్ రద్దుకు కృషి

## - ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ పరిసర ప్రాంతాల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేయించడానికి సిఎం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో సామాజికవేత్త సబ్బని వెంకట్ గృహంలో డంపింగ్ యార్డ్ పై విలేకరులతో ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు సరికాదని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతం యొక్క వాతావరణ పరిస్థితిలు, నీరు, పర్యావరణం దెబ్బతింటుందన్న ప్రజల భయాం దోళనను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును ప్రజలు వ్యతిరేకిస్తున్నందున ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా, పరిసరాల పరిరక్షణ దృష్ట్యా డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకునే విధంగా సిఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను సైతం తాను సందర్శించానని, డంపింగ్ యార్డుల వల్ల ఎంత నష్టం ఉందో తనకు తెలుసని, హుజురాబాద్ పరిసర ప్రాంతాల రైతుల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తానని అన్నారు. సామాజికవేత్త సబ్బని వెంకట్ డంపింగ్ యార్డ్ సమస్యను తన దృష్టికి తీసుకొని వచ్చారని, తప్పనిసరిగా ఈ విషయం పై తన వంతు సహాయం చేస్తానని అన్నారు. న్యాయవాది ముక్కెర రాజు మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ కోసం వేస్తున్న టెండర్లను కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల జీవితానికి ఇబ్బంది అని అన్నారు. సామాజికవేత్త సబ్బని వెంకట్ మాట్లాడుతూ.... డంపింగ్ యార్డ్ వల్ల కొంత మంది తమ భూముల ధరలు తగ్గుతున్నాయని అపోహ పడుతున్నారని, కానీ డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో వాతావరణ కాలుష్యం ఏర్పడడమే కాకుండా వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. పర్యావరణం మీద పూర్తిగా ప్రభావం పడి ఈ ప్రాంతంలోని నీటి వనరులు కాలుష్యం బారిన పడతాయని, డంపింగ్ యార్డ్ లో చెత్తను కాల్చడం వల్ల అనారోగ్యానికి కారణమయ్యే వాయువులు రావడం వల్ల వాతావరణం కలుషితమైపోతుందని, దీనిని పీల్చడం వల్ల క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. త్వరలోనే అన్ని వర్గాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల జీవనానికి మరణ శాసనం రాసే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ప్రభుత్వం పూర్తిగా విరమించుకునే వరకు పోరాటం చేస్తానని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతులతో కలిసి అఖిలపక్షంగా ఏర్పడి డంపింగ్ యార్డ్ సమస్యను ఉధృతం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని ఆయన అన్నారు.

## ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రసాయన ఫ్యాక్టరీలు తెస్తే తప్పక ఉద్యమిస్తాం

**- మండల బీజేపీ అధ్యక్షుడు భూ బాధితుడు కొండు లక్ష్మణ్ డిమాండ్**

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రసాయన ఫ్యాక్టరీలు తెస్తే తప్పక ఉద్యమిస్తామని మండల బీజేపీ అధ్యక్షుడు ఓ భూ బాధితుడు కొండు లక్ష్మణ్ హెచ్చరించారు. ప్రభుత్వం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ మేడిపల్లి శివారులో సుమారు 220 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని, నిన్నటితో సంతకాల సేకరణ పూర్తిస్థాయిలో జరగడంతో అధికారులు, రైతులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని, మొదట ఏసంగి పంటకు అనుమతి ఇచ్చి ఇప్పుడు తీరా రైతులు పొలాలు సాగు చేసిన తర్వాత ఈ భూముల్లో ఎలాంటి పంటలు వేయకూడదని, వేసినచో నష్టపరిహారం చెల్లించబడదని అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయడమేంటని మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చకపోయిన ఈ భూముల్లో రసాయన కర్మగారాలు తీసుకొచ్చిన మళ్లీ తప్పక ఉద్యమిస్తామన్నారు. ఒకపక్క సింగరేణి కాలుష్య కోరాలతో విషం చిమ్ముతుంటే ఇప్పుడు ఇంకో పక్క ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రసాయన కర్మగారాలు తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఎంతటి పోరాటానికైనా సిద్ధమన్నారు. ఇప్పటివరకు ఈ భూముల్లో ఏ కంపెనీలు వస్తాయని అధికారులు వెల్లడించకపోవడంలో రహస్యమేంటని కేవలం డబ్బులు దన్నుకునేందుకే ఈ భూ సేకరణ చేస్తున్నారా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే రైతులకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని ఆయన అధికారులను కోరారు.

## పోతూర్రు విద్యుత్ స్థంబాలు, లైన్ల సమస్యలను తీరుస్తా

**- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**

సూర్య, ఇల్లంతకుంట


మండలంలోని పోతూర్రు గ్రామంలో రైతులకు ఇబ్బందులు ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను,గ్రామశీ లోని మెయిన్ రోడ్డుపైన ఉన్నటువంటి స్థంబాల సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు హామీ ఇచ్చారు. ఆదివారం పొత్తూరు గ్రామంలో సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ సిద్ధశీ వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డిలుకలిసి లూజు లైన్‌లను, విద్యుత్ స్థంబాల గూర్చి పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ త్వర లోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్, ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, వార్డు సభ్యులు, తోడేటి సతీష్, దయ్యాల పావని చంద్రమౌళి, నాయకులు పట్నం మహేందర్, సిద్ధం సాగర్,గుంటి మధు, కట్టా సాయి కిరణ్,గోదే బీరయ్య, పట్నం శ్రీనివాస్, గోదే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**- కాంగ్రెస్ పార్టీలోకి చేరిన రాజారం సర్పంచ్ బిజెపి బిఆర్ఎస్ నాయకులు**

సూర్య మల్యాల



కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు మల్యాల మండలంలోని రాజరాం గ్రామ సర్పంచ్ గుర్రం విజయ్, వార్డు సభ్యులు గుర్రం విజయ్ కుమార్ గుర్రం శంకర్ గుర్రం రాజు శివరాత్రి రాజలింగం గుర్రం వెంకట నరసయ్య గుర్రం తిరుపతి శివరాత్రి రాజశేఖర్ అలాగే గ్రామానికి చెందిన భాజపా బిఆర్ఎస్ నాయకులు 30 మంది ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి చూసి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు సర్పంచ్ గుర్రం విజయ్ తెలిపారు ఈ కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్యాల మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు చెవులమద్ది శ్రీనివాస్ ముత్యంపేట సర్పంచ్, దారం ఆదిరెడ్డి రాజారావు ఉప సర్పంచ్ భక్తి శ్రీనివాస్, రామన్నపేట,రాజారం ల మాజీ సర్పంచ్ లు వెల్మలక్ష్మరెడ్డి ఎడపల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకుడు గుర్రం శ్రీకాంత్, మరాఠీ సత్తయ్యతదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

సూర్య వీర్నపల్లి

వీర్నపల్లి మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ అండగా ఉం టుందని భరోసా ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సంక్షమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం ఆటో నడుపుతూ సర్పంచిగా గెలుపొందిన ఆటో డ్రైవర్ కు మరియు అలాగే కొంతమంది సర్పంచులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, చాంద్ పాషా, కంచర్ల గ్రామ సర్పంచ్ దేవరాజు, అరుణ్ కుమార్, పార్టీ నాయ కులు ఆటో యూనియన్ అధ్యక్షుడు గొడుగు సంజీవ్, ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు లింబాద్రి ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబులపూర్ సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మరెడ్డికి అంబేద్కర్ సంఘ సభ్యులకు సన్మానం

సూర్య, ఇల్లంతకుంట

మండలంలోని ఓబు లాపూర్ గ్రామ సర్పం చ్ వికృతి స్నేహ లక్ష్మ రెడ్డిని అదే గ్రామ అం బేద్కర్ సంఘ అధ్యక్ష లు గుండేటి ప్రశాంత్ ఆధ్వర్యంలో సన్మానం ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వాంచారు.

## మాదిగ సంక్షమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్య ఎండపల్లి



మాదిగ కుల సంక్షమ సంఘం నూతన అధ్యక్షులు, రామగిరి ఆది మల్లయ్య ఎన్నికయ్యారు మండలంలోని చర్లపల్లి గ్రామంలో, మాదిగ కుల సంక్షమ సంఘ భవన ప్రాంగణంలో కుల సంఘం సభ్యులు, పెద్దల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, మాదిగ కుల సంక్షమ సంఘం నూతన అధ్యక్షులుగా రామగిరి ఆది మల్లయ్య, ఉపాధ్యక్షులుగా చుంచు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పులేటి నాగేష్, కోశాధికారిగా తడగొండ కార్తీక్, కార్యదర్శిగా రామగిరి స్వామి, సంయుక్త కార్యదర్శిగా రామగిరి లచ్చయ్య, ప్రచార కార్యదర్శిగా ఉప్పులేటి లక్ష్మణ్, తదితరులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు రామగిరి ఆది మల్లయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంక్షమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్వోసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్

సూర్య కోనరావుపేట,

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన చిన్నారి శ్రీరాముల రిషిక కు అత్యవసర చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించారు. రిషిక అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని రిషిక పేరెంట్స్ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశించి, ప్రభుత్వం నుండి రూ. 5 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.కాగ ఎల్‌ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కువైట్లో గల్ఫ్ కార్మికుడు మృతి

**- కనగర్తిలో విషాదం**

సూర్య కోనరావుపేట



ఉన్న ఊరిలో ఉపాధి కరవై గల్ఫ్ బాట పట్టిన ఓ వలస జీవి గల్ఫ్ లోనే గుండెపోటుతో మృతి చెందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మారు పాక నర్సయ్య (55) అనే వలసజీవి కువైట్లో గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన మారుపాక నర్సయ్య గత 15 సంవత్సరాలుగా ఉపాధి నిమిత్తం కువైట్ వెళుతున్నాడు. కొంతకాలంగా కరీంనగర్ శివారులోని చింతకుంటలో ఉంటున్నాడు. గత ఏడాది క్రితం ఇంటికి వచ్చిన నర్సయ్య మళ్లీ వెళ్లి ఇండియాకు వచ్చి పర్మినెంట్‌గా ఇంటి వద్దనే ఉండేందుకు సిద్ధమై మరికొద్ది రోజుల్లో ఇంటికి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం గదిలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. నర్సయ్యకు భార్య పద్మ, కూతురు భవానీ, కుమారుడు దత్తు ఉన్నారు.

## పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**- జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్య**

**- తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

సూర్య మల్యాల



దేశంలో ప్రత్యేకమైన, గొప్ప వృత్తి నైపుణ్యాన్ని కలిగిన ఘనత కేవలం పద్మశాలీకే ఉందని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజేంగి నందయ్య, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మల్యాల మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచ్ లను, వార్డు మెంబర్లను సన్మానించి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరారు.ఈకార్యక్రమంలో మల్యాల సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్, రాష్ట్ర పద్మశాలి నాయకులు బోగ వెంకటేశ్వర్లు, మల్యాల మండల అధ్యక్షుడు ముల్క మల్లయ్య, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, కుల బంధువులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.